## ICSSR SPONSERED NATIONAL SEMINAR CONDUCTED BY DEPT. OF TELUGU

## 18th & 19th Aug-2022







.




# Stage Decoration




Seminar kit







Lighting Lamp by Guest of Honour

Address by the Principal Dr.M.Vijaya sekarm




Address by the Chief Guest Dr.A.Venugopal Reddy Registrar Dravidian University Kuppam




Explaining the Objectives of Seminar by Convenor Dr.E.Vasu




Key – note Address by the Prof. Medipalli Ravi Kumar

Address by the Guest Prof.R.Rajeswaramma SV University Tirupati







Releasing the Seminar proceeding by the Guest of Honours








Paper Presentation in the Sessions





Distribution of Certificates

















Valedictory Guest introduce by Dr.K.Eswar Babu

Valedictory Adders by Principal Dr.M.Vijaya sekaram











Valedictory Speech by Prof.N. Easwar Reddy Yogivemana University Kadapa

Adders by the Guest Dr.N.Beemanna
Adders by the Guest Dr.K.Sreenivasulu Reddy










Adders by the Guest Dr.R.Krishnaveni

Felicitation by the Guests



Feed Baack by the participants



















సాక్షి

1/5

## నేటి నుంచి జాతీయ సదస్సు

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటి నుంచి రెండ్రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.విజయశేఖరం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు అధ్యాపకులు వాసు ఆధ్వర్యంలో 'స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం-కవుల పాత్ర' అనే అంశంపై ఈ సదస్సు ఉంటుందని చెప్పారు. దీనికి పలు వర్సిటీల నుంచి ఆచార్యులు హాజరవుతారన్నారు. వందలాదిమంది పత్ర సమర్పణ చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు.





చిత్తూరు జిల్లా వార్తలు. వే2న్యూస్ యాప్ డౌన్లోడ్ way2news

### నేటి నుంచి జాతీయ సదస్సు

పలమనేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటి నుంచి రెండు రోజులపాటు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. విజయ శేఖరం తెలిపారు. తెలుగు అధ్యాపకులు వాసు ఆధ్వర్యంలో స్వతంత్ర సాధనలో తెలుగు సాహిత్యం కవుల పాత్ర అనే అంశంపై సదస్సు ఉంటుందని చెప్పారు. దీనికి పలు వర్సిటీల నుంచి ఆచార్యులు హాజరవుతారని చెప్పారు.

Vote of Thanks by Organising Secretary Dr.E.Vasu



National Anthem

Press Note and Paper clips

# Meet on significance of Telugu poetry

**EXPRESS NEWS SERVICE**
@ Chittoor

A two-day seminar on "the role of Telugu poetry in attaining Independence" concluded at SVCR Government Degree College in Palamaneru of Chittoor district on Friday.

Dr N Eswar Reddy, professor and controller of examinations, who attended the session explained to the audience about the importance of education.

The convenor of the seminar was Dr. E. Vasu.

Principal of the college Dr.M. Vijaya Sekharam and the other participants congratulated him for his tireless effort in publishing the seminar papers the same day.



Prof. Rajeswaramma, S V University, Tirupati spoke about the struggles of all Indians and how poets molded the movement. The national seminar was sponsored by ICSSR.

# సాహిత్యమే ఉద్యమ విజయాలకు ప్రాణం



సమావేశంలో ప్రసంగిస్తున్న రవికుమార్

**పలమనేరు, ఆగస్టు 18 (ప్రభన్యూస్)** : పట్టణంలోని శ్రీవల్లభవెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో స్వాతంత్ర సాధనలో తెలుగుసాహిత్యం కవుల పాత్ర అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈప్రారంభోత్సవానికి ఆకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు కవులకు గొప్పస్థానం వుందన్నారు. జాతీయోద్యమ కాలంలో తెలుగుకవుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. సదస్సు సంచాలకులు ఐ.వాసు సదస్సు ఉద్దేశ్యాన్ని, ప్రత్యేకతలను తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ద్రవిడవిశ్వవిద్యాలయ కులసచివులు డాక్టర్ ఏ.కె వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ...తెలుగు కవులు ప్రజలను జాతీయోద్యమంలో భాగస్వాములు చేయడంలో మహోన్నత పాత్రను వహించారని, ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించారని, కవులు కవితాయుధంతో ప్రజలందరిని ఒక్కటిగా నడిపించారన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న శ్రీవెంకటేశ్వరవిశ్వవిద్యాలయ తెలుగుశాఖ అధ్యక్షులు, ఆచార్యులు ఆర్. రాజేశ్వరమ్మ మాట్లాడుతూ దేశభాషలలో తెలుగుభాష గొప్పదని గతవైభవాన్ని స్మరించుకోవడంతోనే జాతీయత అనే భావం గుర్తుకు వస్తుందని, ఒకదేశం అభివృద్ధిచెందాలంటే గుణాత్మకమైన మార్పు రావాలని ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని భావించారు. విద్యార్థులు నీతి నిజాయితీగా ప్రవర్తించినప్పుడే స్వాతంత్ర సమరయోధుల త్యాగానికి ఫలితం వుంటుందన్నారు. స్వాతంత్ర పోరాటంలో జైలుపాలై నానావిధాల చిత్రహింసలకు గురైన అల్లూరిసీతారామరాజు ఉద్యమ పోరాటాన్ని వివరించారు. ఈ జాతీయ సదస్సులో కీలకోపన్యాసం చేసిన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ వర్తమానం గురించి తెలుసుకోవాలంటే గతాన్ని స్మరించుకోవాలన్నారు. ఒకరి తరం మరొక తరానికి ఆదర్శంకావాలని, జన్మభూమి కోసం త్యాగంచేయడం మన సంస్కృతిలోనే ఉందని పేర్కొన్నారు. బహుభాషలు, బహుజాతి సాంప్రదాయాలు గల భారతదేశం ప్రపంచంలోనే గొప్పదేశమని ప్రశంసించారు. స్వాతంత్ర సమరయోధులు ఎన్నో త్యాగాలు చేస్తేగాని భారతదేశానికి స్వాతంత్రం రాలేదని, అలాంటి త్యాగధనులను తీర్చిదిద్దిన సాహిత్యం ఒక్కటని అన్నారు. మనిషిని మనిషిగా, మహనీయుడిగా మార్చడానికి సాహిత్యం అత్యంత అవసరమని భావించామన్నారు. సాహిత్యం లేకుండా ప్రపంచంలో ఏఉద్యమం విజయం సాధించలేదని, సాహిత్యం లేని ఉద్యమాన్ని ఊహించలేమన్నారు. భారతస్వేచ్ఛకోసం ప్రాణాలను అర్పించిన సమరయోధులను, వారిని ప్రోత్సహించిన కవులను స్మరించుకొని నిజమైన స్వాతంత్ర దేశాన్ని నిర్మించుకొనే బాధ్యత నేటితరంపై ఉందన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసి సమన్వయకర్త జి.శ్రీదేవి, తెలుగుశాఖ అధ్యక్షులు పి. జయచంద్రుడు, కె.వి చిదంబరం, సూర్యశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాహిత్యమే ఉద్యమ విజయానికి ప్రాణం



మాట్లాడుతున్న ఎస్వీయూ అధ్యాపకుడు మేడిపల్లి రవికుమార్



సదస్సుకు హాజరైన సాహితీ అభిమానులు



స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం కవుల పాత్ర ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పలమనేరు**: నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో సాహిత్యం ఉద్యమ విజయానికి ప్రాణం పోసిందని తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అధ్యాపకులు మేడిపల్లి రవికుమార్ పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని శ్రీవల్లభ వెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం-కవులపాత్ర అనే అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. కళాశాల తెలుగు అధ్యాపకులు ఈ.వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సును సభికులు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ, వర్తమానాన్ని తెలుసుకోవాలంటే గతాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛ అయితే, అలాంటి త్యాగధనులను తీర్చిదిద్దింది సాహిత్యమేనన్నారు. సాహిత్యం లేకుండా ప్రపంచంలో ఏ పోరాటమూ విజయం సాధించలేదని చెప్పారు. ద్రవిడ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను భాగస్వాములను చేయడంలో సాహిత్యం కీలక పాత్ర పోషించిందన్నారు. కవులంతా ఏకతాటిపై నిలబడి ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చారని తెలిపారు. జాతీయ భావాన్ని పెంపొందించడంలో కవుల పాత్ర వెలకట్టలేనిదని ఎస్వీయూ తెలుగుశాఖ అధ్యక్షులు రాజేశ్వరమ్మ ఈ సందర్భంగా వెల్లడించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో జైలుపాలై చిత్రహింసలకు గురైన అల్లూరి సత్యనారాయణరాజు పోరాటన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ విజయశేఖరం మాట్లాడుతూ జాతీయోద్యమంలో కీలకపాత్ర పోషించిన తెలుగు కవుల త్యాగాలను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం వాసు రూపొందించిన 'స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం కవుల పాత్ర వాటికరణ' ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ శ్రీదేవి, తెలుగుశాఖాధ్యక్షులు జయచంద్రుడు, అధ్యాపకులు చిదంబరం, సూర్యశేఖర్‌రెడ్డి, పలువురు విద్యార్థులు, పెద్దసంఖ్యలో స్థానిక సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా ఉండడమే నిజమైన దేశభక్తి

పలమనేరు : నిస్వార్థంగా ఉండడం కూడా దేశభక్తి అని యోగివేమన వర్సిటీ ప్రధాన అధ్యాపకుడు ఎస్.ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీమద్ర రెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ, ఐసీఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో «స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం- కవుల పాత్ర» అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి అనేది నేడు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనిషిని ద్వేషించేవాడు ఎన్నటికీ దేశభక్తుడు కాలేడన్నారు. కులాలు, మతాలకు అతీతంగా వ్యవహరించేవాడు, అంకితభావంతో పనిచేసేవాడు నిజమైన దేశభక్తుడు అని వెల్లడించారు. స్వతంత్ర పోరాటంలో కష్టపడిన జాతి నేతల అడుగుజాడల్లో నేటి సమాజం పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ సంచాలకుడు ఈ.వాసు మాట్లాడుతూ సదస్సులో చర్చించిన అంశాలను ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకొని పాటించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ విజయశేఖరం, ఎస్వీయూ అధ్యాపకులు భీమన్న, కె.శ్రీనివాసులురెడ్డి, మదనపల్లె డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న యోగి వేమన వర్సిటీ ప్రధాన అధ్యాపకుడు ఈశ్వర్‌రెడ్డి

చర్చించారు. కార్యక్రమంలో సమన్వయకర్త శ్రీదేవి, విజయచంద్రుడు, చిదంబరం, సూర్యశేఖరరెడ్డి తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ద్రుడు, చిదంబరం, సూర్యశేఖరరెడ్డి పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి


Say goodbye to static excels and manual reporting.
chargebee.com
Learn More


# సాహిత్యమే ఉద్యమ విజయాలకు ప్రాణం

పలమనేరు, ఆగస్టు18 : సాహిత్యమే ఉద్యమ విజయాలకు ప్రాణం అని ద్రవిడ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఏకే.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పలమనేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో స్వాతంత్ర్య సాధనలో తెలుగు కవుల పాత్ర అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. తెలుగు కవులు ప్రజలను జాతీయోద్యమంలో భాగస్వామ్యం చేయడంలో మహోన్నత పాత్ర పోషించారని ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయశేఖరం మాట్లాడుతూ జాతీయోద్యమ కాలంలో తెలుగు కవుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన వెంకటేశ్వర విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు రాజేశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నీతి, నిజాయితీగా ప్రవర్తించినప్పుడే స్వతంత్ర్య సమర యోధుల త్యాగానికి ఫలితముంటుందని పేర్కొంటూ అల్లూరి సత్యనారాయణరాజు ఉద్యమ పోరాటాన్ని వివరించారు. ఈ సదస్సులో వెంకటేశ్వర విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు మేడిపల్లి రవి కుమార్ కీలక ప్రసంగం చేస్తూ జన్మభూమి కోసం త్యాగాలు చేయడం మన సంస్కృతిలోనే ఉందని పేర్కొన్నారు. బహుభాషలు, బహు ఆచార సంప్రదాయాల భారతదేశం ప్రపంచంలోనే గొప్పదని ప్రశంసించారు. స్వాతంత్ర్య సమర యోధులు ఎన్నో త్యాగాలు చేస్తేగానీ భారత దేశానికి స్వాతంత్ర్యం రాలేదని అలాంటి త్యాగధనులను తీర్చిదిద్దినది సాహిత్యం ఒక్కటేనని పేర్కొన్నారు. మనిషిని మహనీయునిగా మార్చడానికి సాహిత్యం అత్యంత అవసరమని తెలియజేశారు. సాహిత్యం లేకుండా ప్రపంచంలో ఏ ఉద్యమం విజయం సాధించలేదని, సాహిత్యం లేని ఉద్యమాన్ని ఊహించలేమన్నారు. భారత స్వేచ్ఛకోసం ప్రాణాలు అర్పించిన సమర యోధులను వారిని ప్రోత్సహించిన కవులను స్మరించుకొని నిజమైన స్వాతంత్ర్య దేశాన్ని నిర్మించుకొనే బాధ్యత నేటి పౌరులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ సమన్వయ కర్త డాక్టర్ శ్రీదేవి, తెలుగుశాఖ అధ్యక్షులు జయచంద్రుడు, చిదంబరం, సూర్యశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ద్రవిడ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వేణుగోపాల్‌రెడ్డి

# స్వాతంత్ర్య వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి




మాట్లాడుతున్న ఆచార్య ఈశ్వరరెడ్డి

**పలమనేరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు స్వాతంత్ర్య పోరాట వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలని కడప యోగివేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు ఈశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ విజయశేఖరం అధ్యక్షతన 'స్వాతంత్ర్య సాధనలో తెలుగు కవుల పాత్ర' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నారు. అందులో రెండో రోజు శుక్రవారం ఆయన మాట్లాడారు. సాటి మనిషిని ద్వేషించేవారు దేశభక్తుడు కానేకాడన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నాటి కవుల రచనలను విద్యార్థులు చదవితే దేశంపై పరిపూర్ణ అవగాహన కలుగుతుందన్నారు. కుల, మత, వర్ణ, వర్గ, అధికారాలకు అతీతంగా ప్రవర్తించడమే నిజమైన దేశభక్తి అన్నారు. వివిధ కళాశాలల అధ్యాపకులు భీమన్న, శ్రీనివాసులురెడ్డి, సంజయ్‌గాంధీ, మదనపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, సదస్సు సంచాలకులు ఇ.వాసు పాల్గొన్నారు.

---

ఆంధ్రప్రభ

# అంకితభావంతో పనిచేసేవాడే నిజమైన దేశ భక్తుడు




సమావేశంలో ప్రసంగిస్తున్న ఈశ్వర్ రెడ్డి

**పలమనేరు, ఆగస్టు 19 (ప్రభ న్యూస్)** : పట్టణంలోని శ్రీవర్దరెన్నా రెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఐసిఎస్ఎస్ఆర్ సౌజన్యంతో స్వాతంత్ర సాధనలో తెలుగుసాహిత్యం, కవుల పాత్ర అనే అంశంపై జరుగుతున్న రెండురోజుల జాతీయసదస్సు శుక్రవారంతో ఘనంగా ముగిసింది. ఈ సమాపనోత్సవానికి ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజయశేఖర్ రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌మాట్లాడుతూ .. విద్యార్థులందరూ దేశభక్తిని అలవరించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని, స్వాతంత్ర పోరాట వీరులను స్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మరియు ప్రధాన వక్తగా విచ్చేసిన కడపకు చెందిన యోగివేమనవిశ్వవిద్యాలయం ఆచార్యులు ఎస్. ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ .. నేడు దేశభక్తి అన్నది ఒకప్రశ్నార్థకమని , మనిషిని ద్వేషించేవాడు దేశభక్తుడు కాదని, కులమతవర్గవర్ణ, అధికారులకు అతీతంగా ప్రవర్తించడమే నిజమైన దేశభక్తి అని, అలాగే మనసావాచాకర్మేన అంకితభావంతో పనిచేసేవాడే నిజమైన దేశభక్తుడని అన్నారు. ప్రతిఒక్కరూ తనను తాను రక్షించుకొంటూ కుటుంబాన్ని, దేశాన్నిరక్షించుకోవడమే దేశభక్తి అని భావించామన్నారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన తిరుపతి శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలకు చెందిన భీమన్న మాట్లాడుతూ .. స్వార్థబుద్ధిని వదిలి నిరార్థంగా ప్రవర్తించడమే దేశభక్తి అని విద్యార్థులు ఇష్టపడిచదివి గొప్పభవిష్యత్తును నిర్మించుకోవడమే దేశభక్తిఅని అన్నారు. మరో గౌరవఅతిథి పీలేరు సంజయ్‌గాంధి ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన, డాక్టర్ కె. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ .. . దేశభక్తి నిరంతరం అనుసంధానమై సేవలు చేయడమే దేశభక్తి అని పేర్కొన్నారు. భాషమతం వర్గం, కులవివక్షనలేని ప్రేమే నిజమైనదేశభక్తి అన్నారు. మనిషిని ప్రేమించాలంటే ప్రతిఒక్కరూ మనిషిగా మారినప్పుడే జరుగుతుందన్నారు. ఏఉద్యమైనా స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం పనిచేస్తుందని, ఆ ఉద్యమానికి సాహిత్యం ఒక ప్రేరకంగా వుంటుందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు అయినా దేశంఇకాం ఎంతో సాధించాలని ఆశించామన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మదనపల్లె ప్రభుత్వ డిగ్రీకళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్‌క్రిష్ణవేణిమాట్లాడుతూ స్వాతంత్రం కోసం నాయకులు, ప్రజలు , కవులు ఎలా శ్రమించారో అవగాహన చేసిన వారిని స్ఫూర్తిగా తీసుకొని దేశభవిష్యత్తుకు ప్రతిఒక్క విద్యార్థి శ్రమించాలన్నారు. అదే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. ఈ సదస్సు సంచాలకులు డాక్టర్ ఈ. వాసు మాట్లాడుతూ ఈ సదస్సులో చర్చించిన అంశాలను ప్రతిఒక్కరూ నిజజీవితంలో దేశభక్తులుగా ఎదుగుతారన్నారు. డిగ్రీకళాశాల బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.